# స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ది పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రీమియర్ లీ కేకియాంగ్ తో ప్రధాన మంత్రి టెలిఫోన్ సంబాషణ

మే 29, 2014

స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ది పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రీమియర్ లీ కేకియాంగ్ చొరవ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఈ రోజు మధ్యాహ్నం వారితో టెలిఫోన్ లో సంబాషణ జరిపారు. ఇటీవలి సాధారణ ఎన్నికలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విజయము పై ప్రీమియర్ లీ ఆయనను అభినందించారు మరియు రెండు దేశాల సంబంధాలను మరింత అభివృద్ధి చేయుటకు భారత్ లోని కొత్త ప్రభుత్వముతో ధృఢమైన భాగస్వామ్యమును ఏర్పరచుకోవాలన్న చైనా ప్రభుత్వము యొక్క ఆకాంక్షను ఆయన తెలిపారు.

ప్రీమియర్ లీ శుభాకాంక్షలకు ప్రధాన మంత్రి మోడి తన ధన్యవాదములు తెలిపారు. భారత విదేశాంగ నీతి లో చైనా కు ఎల్లప్పుడు వుండే ప్రాధాన్యత ను గుర్తు చేసుకుంటూ, చైనా తో వున్న వ్యూహాత్మక మరియు సహకార భాగస్వామ్యము యొక్క పూర్తి సామర్ధ్యతను ఉపయోగించుకోవాలన్న తమ ప్రభుత్వము నిర్ణయాన్ని ఆయన నొక్కి చెప్పారు మరియు ద్వైపాక్షిక సంబంధాలలో తేలని విషయాలపై, తమ ప్రజల యొక్క దీర్ఘకాల ప్రయోజనాల మరియు అభివృద్ధి లక్ష్యాల వ్యూహాత్మక కోణము నుండి, చైనీస్ నాయకత్వముతో దగ్గరగా పనిచేయాలన్న తన ఆసక్తి ని కూడా ఆయన చెప్పారు. రెండు దేశాల మధ్య మరింత ఆర్ధిక బంధాన్ని ఆయన స్వాగతించారు.

రెండు దేశాల మధ్య తరచు ఉన్నత స్థాయి పర్యటనలు మరియు సమాచార మార్పిడి వుండాలని ఇద్దరు నేతలు అంగీకరించారు. ప్రెసిడెంట్ సి జింపింగ్ కు ఈ సంవత్సరము చివరి భాగములో భారత్ పర్యటించవలసిందిగా ప్రీమియర్ లీ ద్వారా ప్రధాన మంత్రి మోడి ఆహ్వానము అందించారు.

ప్రీమియర్ లీ తో ప్రధాన మంత్రి టెలిఫోన్ సంబాషణ ఆయన ప్రధాన మంత్రి గా పదవి స్వీకారము చేసిన తరువాత ఓ విదేశీ ప్రభుత్వ నేతతో చేసిన తొలి టెలిఫోన్ సంబాషణ.

న్యూ ఢిల్లీ

మే 29, 2014